

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట




- 2023-25 ఎక్సైజ్ పాలసీకి సన్నాహాలు
- నవంబర్ 30తో ముగియనున్న గడువు
- మద్యం దుకాణాల టెండర్ షెడ్యూల్‌పై ఆసక్తి
- ఉమ్మడి జిల్లాలో నాలుగు డివిజన్లు,14 సర్కిళ్లు
- టెండర్‌దారుల్లో సర్వత్రా చర్చలు

# వచ్చే నెలాఖరుకు.. టెండర్లు..?

**నూతన ఎక్సైజ్ పాలసీపై సర్వత్రా చర్చలు వినపడుతున్నాయి. మద్యం వ్యాపారుల్లో మరింత ఆసక్తి నెలకొన్నది. మద్యం పాలసీ 2021-23కు సంబంధించి నవబంబర్ 30తో గడువు ముగియనున్నది. దీంతో 2023-25 నూతన మద్యం పాలసీకి సంబంధించి ఆగస్టు నెలాఖరుకుగానీ, సెప్టెంబర్ మొదటి వారంలోగానీ షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. సర్కార్‌కు ఆదాయం తెచ్చిపెట్టే నాలుగైదు ప్రధాన వ్యవస్థల్లో ఎక్సైజ్ శాఖ ఒకటి. ఎలక్షన్‌కు ముందు నోటిఫికేషన్ వేస్తారా.. తర్వాత వేస్తారా, గడువు పొడిగిస్తారా అని టెండర్ల విషయంలో ప్రస్తుతం మద్యం వ్యాపారులకు కొంత ఆందోళన ఉన్నది. ప్రస్తుతం సర్కార్ తీసుకుంటున్న నిర్ణయం విషయంలో మద్యం దుకాణాల నిర్వాహకుల్లో కొంత టెన్షన్ నెలకొన్నది.**

**- మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 25, ప్రభాతవార్త**

గత 2021నవంబర్‌లో ప్రారంభమైన మద్యం దుకాణాల కాలపరిమితి రెండేండ్లకు ఉంటుంది. ఇందులోభాగంగా 2023నబంవర్ 30వ తారీఖు నాటికి మద్యం పాలసీ ముగుస్తుంది. ఈక్రమంలో మరోసారి టెండర్లు నిర్వహించి నూతన మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వాల్సి ఉన్నది. పాలసీ గడువు ముగింపునకు మరో మూడునెలలు మాత్రమే ఉండడంతో మద్యంవ్యాపారుల్లో టెన్షన్ నెలకొన్నది. టెండర్లు ఎప్పుడు నిర్వహిస్తారు, నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో అని సర్వత్రా వారిలో ఆసక్తి ఉన్నది.

**ఎలక్షన్‌కు ముందా..తర్వాతా..?**

నూతన మద్యం పాలసీకి సంబంధించి ఉమ్మడి జిల్లాలో ఆసక్తికర చర్చ కొనసాగింది. తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికలు డిసెంబర్ - జనవరిలో జరగనున్న నేపథ్యంలో పాతమద్యం పాలసీకి సంబంధించిన గడువు నవంబర్ 30 ముగియనుండగా కొత్తగా టెండర్లు ముం దే నిర్వహిస్తారా..లేక ఎలక్షన్ ఆయ్యాక నిర్వహిస్తారా..లేక ముందు ప్రస్తుతం ఉన్న గడవు మరో రెండు నెలలు పొడిగిస్తారా అనే చర్చ సాగింది. ఈ క్రమంలో వచ్చే నెలాఖరుకుగాను, లేదా సెప్టెంబర్ మొదటి వారంలో గాని టెండర్లు నిర్వహించేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు సమావేశాలు నిర్వహించి టెండర్ల ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సర్కార్ యోచిస్తున్నట్లు తెలిసింది. ముందుగా ఎస్టీ షాపులకు సంబంధించి గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు వెలువడ్డట్లు సమాచారం.

**నూతన మద్యం పాలసీ..**

తెలంగాణ ప్రభుత్వం గత రెండేండ్ల కిందట నూతన మద్యం పాలసీని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా కీలకంగా కొన్ని మార్పులు చేసిం ది. నూతన మం డలాల్లో మద్యం దుకాణాలను సైతం పెం చింది. టెండర్‌దారులకు 21 ఏండ్లు నిండాలి. ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో నాలుగుస్లాబుల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉండగా నూతన మద్యంపాలసీ ద్వారా ఆరుస్లాబుల్లో లైసెన్స్‌ఫీజు చెల్లించేవిధంగా చర్యలు తీసుకున్నారు.

**మద్యం షాపుల్లో రిజర్వేషన్..**

ఎస్సీ,ఎస్టీ,గౌడ కులస్తులకు కేటాయించిన షాపుల్లో మాత్రం ఆ కేటగిరీలకు చెందిన వారే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఎస్టీలకు 5శాతం, ఎస్సీలకు 10శాతం,గౌడ్లకు 15శాతం చొప్పున రిజ ర్వేషన్ అమలు చేస్తూ గతంలో ఉత్తుర్వులు కూడా ఇ వ్వడం జరిగింది. వారు దరఖాస్తుతోపాటు కుల ధ్రువీక రణ పత్రం జత చేయాల్సి ఉంటుంది.

**ఉమ్మడి జిల్లాలో నాలుగు డివిజన్లు,14 సర్కిళ్లు ఉన్నాయి..**

ఉమ్మడిజిల్లాలో మొత్తం నాలుగుడివిజన్లు మహ బూబ్‌నగర్,నాగర్‌కర్నూల్,వనపర్తి,గద్వాల ఉన్నాయి. జడ్చర్ల,కోస్గి,మహబూబ్‌నగర్,నారాయణపేట, అచ్చంపేట,కల్వకుర్తి,కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, ఆత్మకూరు,కొత్తకోట,వనపర్తి,అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లున్నాయి.అయితే మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు, లైసెన్స్ ఫీజు, మద్యం పాలసీ విషయంలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటాయో వేచి చూడాల్సి ఉన్నది.

## జిల్లాలో 200 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు...

- సర్దుబాటు చేసిన పాఠశాలల విధుల్లో చేరుకుంటే అట్టి ఉపాధ్యాయులపై సీసీఏ నిబంధన ప్రకారం క్రమశిక్షణ చర్యలు : డీఈఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఉన్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, ఆదేశాల మేరకు జిల్లాలో 200 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు ఉత్తర్వుల ప్రకారం వెంటనే విధుల్లో చేరాలని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టిన కొత్త ప్రాంతానికి బుధవారం నాటికి ఆయా పాఠశాలల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి విడుదల కానీ పక్షంలో సీసీయే నిబంధనల ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సర్దుబాటు ఉత్తర్వులు అమలు చేయని పక్షంలో సంబంధిత మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్, హెచ్ఎంలు పూర్తిబా బాధ్యులవుతారని, సర్దుబాటు ఆదేశాల ప్రకారం విధుల్లో చేరని పక్షంలో అట్టి ఉపాధ్యాయుల జీతభత్యాలను నిలుపుదల చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని డీఈఓ గోవిందరాజులు స్పష్టం చేశారు.

## ప్రమాదం జరిగితే .. బాధ్యులు ఎవరు..!

**ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్**



స్కూటీపై స్కూల్‌కు వెళుతున్న మైనర్లు

**గద్వాల ప్రతినిధి,జులై 25 ప్రభాతవార్త :** గద్వాల మైనర్లు వాహనాలు నడిపే ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అని గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం ఉదయం గద్వాల పట్టణంలో కృష్ణవేణి చౌక్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ అటుగా వెళ్తున్న స్కూల్ మైనర్ విద్యార్థులు స్కూటీ వాహనంపై నలుగురు విద్యార్థులు వెళ్తున్న వాహనాన్ని నిలిపివేసి ఆ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గద్వాల పట్టణంలో చాలా సందర్భాల్లో ట్రాఫిక్ ఎస్సై, తన సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మైనర్లకు వాహనాలు ఇ వ్వ కూడదని తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడ తాయని ఎన్నో సందర్భాల్లో హెచ్చరించినా తల్లిదండ్రులలో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాల కారణంగా ఆ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు వెళ్తూ మార్గ మధ్యలో ఎక్కడైనా వాహనం అదుపుతప్పి కింద పడితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. జరగరానిది ఏదైనా జరిగితే తల్లిదండ్రుల ఆవేదన ఎలా ఉంటుందో తెలుసు. కావున పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు ఆలోచన చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చూసుకోవాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలతోపాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధలు పాటించాలన్నారు. వాహనంపై త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. అలాగే వాహన నడిపే ప్రతి ఒక్కరు వాహనం ధృవీకరణ పత్రాలు, హెల్మెట్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించినా భారీ జరిమానాతో పాటు వాహనం సీజ్ చేయబడుతుందని, కావున ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.

## పొలానికి వెళ్లారు.. ప్రాణాలు వదిలారు..!

- దుందుభిలో మునిగి ఇద్దరు యువతుల మృతి..
- జడ్చర్ల మండలం కొండేడ్ వద్ద ఘటన



వాగులోంచి మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై25, ప్రభాతవార్త:** దుందుభిలో ఇద్దరు యువతులు మృత్యువాత పడ్డ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కొండేడ్ వద్ద చోటుచేసుకున్నది. పొలం వద్దకు వెళ్లొస్తామని చెప్పి వెళ్లి తిరిగిరానిలోకాలకు వెళ్లారు. వివరాల్లోకి వెళ్తే..కొండేడ్ గ్రామానికి చెందిన కేశవులు కూతురు స్వాతి(18), మల్లయ్య కూతురు అనూష ఉదయం పొలం వద్దకు వెళ్లేందుకు బయలుదేరారు. దుందుభి వాగు ప్రవాహం తక్కువే ఉండడంతో వాగు దాటే ప్రయత్నం చేశారు. మెల్లగా వెళ్తూ అవుతలి ఒడ్డుకు చేరుకుందామని పొలాలకు వెళ్దామనుకున్నారు. ఈ క్రమంలో సగం దూరం వెళ్లాక కాస్త ప్రవాహం పెరుగడం, జారి కింద పడడంతో వాగులో కొట్టుకుపోయారు. ఇద్దరు బయటపడే ప్రయత్నం చేసినా ఎలాంటి ఫలితం లేకపోయింది. తమపిల్లలు ఎంతకూ పొలం నుంచి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెళ్లి వెతికారు. ఒక బండపై టిఫిన్ బాక్స్, టవల్ కనిపించడంతో పిల్లలు కనిపించడం లేదని వెంటనే



స్వాతి, అనూష మృతదేహాలు

గ్రామస్తులకు విషయాన్ని తెలిపారు. గ్రామస్తులంతా వచ్చి వాగులో గాలించగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. తమ బిడ్డలను విగతజీవులుగా చూసిన తల్లిదండ్రులు బోరున విలపించారు. వారిని ఆపడం ఎవరితరం కాలేదు. ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. స్వాతి డిగ్రీ చదువుతుందని, అనూష ఇంటర్ వరకు చదివి అనంతరం మానేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఓటర్ జాబితా ధరఖాస్తులను పరిష్కరించాలి...

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల ఓటర్ జాబితా రూపొందించడంలో భాగంగా వచ్చిన ఫారం 6,7,8 లను జూలై 27 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఓటర్ జాబితా రూపొందించడంలో భాగంగా వచ్చిన అన్ని రకాల ధరఖాస్తులను జూలై 27లోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గడువు విధించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ జిల్లాకలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ ధరఖాస్తులపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఓటర్ నమోదుకొరకు ఫారం 6,పేర్లు తొలగించడానికి ఫారం 7, మార్పు చేర్పులు కొరకు ఫారం 8, వెరసీ 25,836 ధరఖాస్తులు రాగా నేటివరకు 17,494 ధరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 7892 ధరఖాస్తులను బీఎల్ఓల ద్వారా ఇంటింటి సర్వే పూర్తైందని, ఆపరేటర్ లాగిన్ పోర్టల్‌లో ఉన్న ధరఖాస్తులు అన్ని జూలై 27లోగా పూర్తి చేస్తామన్నారు.తప్పులు లేని ఓటర జాబితా రూపొందించేందుకు గాను బీఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం పూర్తైందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎఫ్ఓ రోహిత్‌గోపిడి, అచ్చంపేట ఆర్డీఓ గోపిరాం, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొల్లాపూర్ సభను విజయవంతం చేయండి..

- మహబూబ్‌నగర్‌లో సన్నాహక సమావేశం
- హాజరైన కాంగ్రెస్ ఏఐసీసీ, టీపీసీసీ నేతలు



మీడియా సమావేశంలో మాట్లాడుతన్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 25, ప్రభాతవార్త :** ఈనెల 30న కొల్లాపూర్‌లో నిర్వహించే కొల్లాపూర్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నేతల కోరారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కొల్లాపూర్ సభ సన్నాహక సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శులు మన్సూర్ అలీ, ఎస్‌ఏ సంపత్‌కుమార్,టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌గర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సభకు పాలమూరు ప్రజాభేరిగా నామకరణం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో ఏర్పడది కాంగ్రెస్ ప్రభుత్వమే అనే ఉమ్మడి జిల్లాలోనూ 14 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు విజయం సాధించేవరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ఎజెండా, కార్యచరనపై మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలోనే పూర్తి చేస్తాం..

**జిజిహెచ్‌లో కార్డియాక్ సేవలు..!**
**ఇకపై ప్రతి మంగళవారం అందుబాటులో**
**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి**



గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 25 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇకపై ప్రతి మంగళవారం గుండె వైదయ నిపుణులు (ఫిజిషియన్) అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ ప్రధాన ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ వైద్యరంగంలో ఎంతో మార్పులు వచ్చాయన్నారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో దేశంలో,ఏరాష్ట్రంలో లేనన్ని వైద్యకళాశాలలు ఉన్నాయని, జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉన్న చరిత్ర తెలంగాణకే ఉందని తెలిపారు.70సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన గత ప్రభుత్వాలు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 ప్రభుత్వ కళాశాలలు మాత్రమే ఉండేవని,అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని, దీనివల్ల జిల్లాలలో ఆసుపత్రులు అభివృద్ధి చెంది పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందుతున్నదని తెలిపారు. కరోనా సమయంలో చాలామంది హైదరాబాద్ కార్పోరేట్ ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయి మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిహబ్ ద్వారా 134 రకాల పరీక్షలను కార్పోరేట్ తరహాలో ఉచితంగా చేయడమే కాకుండా, అదేరోజు సాయంత్రమే సెల్‌ఫోన్‌కు టెస్టుల ఫలితాలను తెలియజేయడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. గతంలో మహబూబ్‌నగర్ ప్రధాన ఆసుపత్రిలో కేవలం 15 మంది డాక్టర్లు మాత్రమేఉండగా ఇప్పుడు వారి సంఖ్య 130 నుండి 140కి పెరిగిందని, ఒక ల్యాబ్ టెక్నిషియన్ నుండి 43 మందికి, ఒక ఫార్మాసిస్టు నుండి 40 మందికి, 30 మంది నర్సుల నుండి 350 వరకు పెంచడంతో పాటు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, ఇటీవలే రేడియోలజీ హబ్ ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కార్డియాలజీ పోస్టు మంజూరైనందున శాశ్వత డా. నియామకానికి కృషి చేస్తున్నామని, అయితే పాత కలెక్టర్ స్థానంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ వైద్యశాల త్వరలోనే పూర్తి కానున్నందున క్యాథ్ ల్యాబ్‌తో పాటు, నూతన ఎంఆర్ఐ యంత్రాలను అక్కడ ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. అప్పటివరకు పూర్వపు నిమ్స్ డైరెక్టర్ డి. ప్రసాద్‌రావు సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రలో ప్రతి మంగళవారం ఒక గుండె వైద్య నిపుణులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైతే వారంలో మరో రెండు రోజులపాటు వీరిని ఇక్కడే పొడిగించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో మహబూబ్‌నగర్ ప్రజలు వైద్యంకోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్యానికి ఇక్కడికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, అన్ని రకాల జబ్బులకు ఇక్కడే వైద్యాన్ని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, నిమ్స్ మాజీ డైరెక్టర్ డి.ప్రసాద్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్, డిప్యూటి ఆర్ఎంఓ డా. జీవన్, మెడికల్ కళాశాల డైరెక్టర్ డా. రమేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్, హైదరాబాద్ నుండి వచిచన గుండెవైద్య నిపుణులు డా. కిరణ్, ఆసుపత్రి సలహా సంఘం సభునయలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన కలెక్టర్..



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,జులై 25 ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి వ్యవసాయంలో అధిక లాభాలు పొందేందుకు నాణ్యత గల విత్తనాలను తీసుకోవాలని తప్పనిసరిగా రశీదు ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మానవపాడుకు వస్తున్న సందర్భంలో నల్లరేగడి పొలాలు ఉండడంతో పత్తిపంట తప్ప ఇతర పంటలు వేస్తే దిగుబడి రాదని, పత్తిపంటే ఆధారంగా వ్యవసాయం చేస్తున్నామని రైతులు తమ సమస్యలను విన్నవించారు. గత ఏడాది పత్తి పంట పండించిన నేటికి ఇళ్లలోనే పత్తిఉందని, గత ఏడాది 1200ల ధర పలికిన పత్తి ప్రస్తుతం 6 వేలకు మించి అమ్మకం జరగడం లేదని, సిపిఐ ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేపట్టాలని, రైతులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. మానవపాడు రైల్వే క్రాస్ రోడ్డు వద్ద పొలాలకు వెళ్లేదారిని రైల్వే కాంట్రాక్టర్లు మూసివేసి గోడ నిర్మాణం చేపట్టారని, దీంతో పంట పొలాలకు వెళ్లే రైతులు ప్రతినిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలపగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఎరువులు ఇంకా ఇతర సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు. రైల్వే అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కోరమాండల్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.

కార్యక్రమంలో డా. శశికళ, డా. స్రవంతి, డా. రిజ్వాన, ఎపిడి నాగేంద్ర, పంచాయతీరాజ్ ఈఈ ఆంజనేయులు, ఎఇ నరెందర్, తహసిల్దార్ యాదగిరి, ఎంపిడిఓ రమణారావు, హెచ్ఎం చంద్రశేఖర్, ఎస్ఎంసి ఛైర్మన్ శివశంకర్, వార్డు కౌన్సిలర్ హేమావతి పాల్గొన్నారు. అనంతరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను సందర్శించి మన ఊరు మనబడి కార్యక్రమం కింద నిర్మిస్తున్న కిచెడ్ షెడ్, టాయిలెట్లను తనిఖీ చేశారు. మానవపాడు ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి బిఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రకారం ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు వెంటనే చేపట్టాలన్నారు. హరితహారంలో భాగగా ఎంపిడిఓ కార్యాలయంలో మొక్కలు నాటి నీళ్ల పోశారు. యాంటీ లార్వా డబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. శశికళ, డా. స్రవంతి, డా.రిజ్వాన్, ఏపిడి నాగేంద్రం, పంచాయతీరాజ్ ఈఈ ఆంజనేయులు, ఎఇ నరెందర్, తహసిల్దార్ యాదగిరి, ఎంపిడిఓ రమణరావు, హెచ్ఎం చంద్రశేఖర్, ఎస్ఎం సి ఛైర్మన్ శివశంకర్, వార్డు కౌన్సిలర్ హేమావతి పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష



అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జులై 25 ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష అంగన్‌వాడి టీచర్లకు ఆదేశించారు.మంగళవారం నారాయణపేటలో మహిళా అభివృద్ధి శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడి ప్రీ స్కూల్‌ను తనిఖీ చేశారు. కేంద్రంలో నర్సరీ ఎల్‌కేజీ,యూకేజీలో మొత్తం 80మంది పిల్లలు ఉండగా విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం ఉన్నందున విషపురుగులు సంచరించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏఏ సమయాలలో ఎంత మందికి పౌష్టికాహారం అందజేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడి టీచర్లు సరైన వేళలకు కేంద్రాన్ని తెరిచి విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ వేణుగోపాల్, సిడిపిఓ జయ, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 21 ఫీట్లకు కోయిల్‌సాగర్ నీటిమట్టం..

- కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి వచ్చి చేరుతున్న నీరు
- జురాల నుండి కృష్ణ జలాల తరలింపు నిలిపివేత



**దేవరకద్ర,జులై 25 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌లో రోజు రోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్ హౌజ్ నుండి ప్రాజెక్లుకు కృష్ణజలాల తరలింపు ఇటీవల నిలిపివేశారు.వర్షాలు పడుతుండటంతో వాటిని నిలిపివేశారు.వర్షాలు కురుస్తుండటంతో కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది. దీంతో మంగ ళవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 21 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5ఫీట్లు. ఇంకా 11.5 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు.ప్రాజెక్టులోకి కొత్తనీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్ సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ నాయకులు..



**గద్వాల ప్రతినిధి, జులై 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ మైనార్టీల కోసం పేద మైనార్టీలో కూడా ఆర్థికంగా ఎదగాలని బిసి కుల వృత్తులకు లక్ష రూపాయలు ఏ విధంగా ఇస్తుందో అదే తరహాలో మైనార్టీలకు కూడా 1 లక్ష రూపాయలు ప్రకటించినందుకు గద్వాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కెసిఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు, కెటిఆర్‌కు ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డికి, బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటా మని మైనార్టీ నాయకుల తరపున తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేటలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**మూసాపేట, జులై 25 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరిధిలోని పోల్కంపల్లి, అచ్చాయపల్లి, తుంకిలిపూర్, కొమ్మిరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రి మంగళవారం డిఎఫ్ఓ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ రాములుతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరించే విధానాలను క్రిమిటోరియంలో ఎరువులు తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డులో వేయాలని బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రి, జిల్లా ఫారెస్టు అధికారి సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ రాములు, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రెండోవిడత దళితబంధు అమలు చేయాలి..?

### దళిత బంధు రెండో విడత ఉత్త మాటలేనా.?



**గద్వాల ప్రతినిధి, జులై 25 ప్రభాతవార్త :** 2022,2023 వార్షిక బడ్జెట్‌లో 17,700 కోట్లు వార్షిక సంవత్సరంలోనే మొత్తం ఖర్చు చేయాలి. జిల్లా కేంద్రంలో విలేఖరుల సమావేశంలో బహుజన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడాలేని పథకాలు అమలవుతున్నాయని చెబుతున్నారు. మాటలు చెబుతున్నారు కాని ఆచరణలో మాత్రం అంతా శూన్యమని అన్నారు. జిల్లాలో రెండో విడత దళితబంధు అలంపూర్, గద్వాల నియోజకవర్గాల 2,200 మంది లబ్దిదారులను ఎంపిక చేసి లబ్దిదారు కోరుకున్న యూనిట్‌లను వారికి వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో లక్ష 30 వేల మందికి అందజేస్తానని గొప్పలు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో దళితులకు కార్పోరేషన్ల ద్వారా అనేక సబ్సిడిలు అన్ని సబ్సిడీలకు పాతర వేసి కేవలం దళితబంధుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు. ఎన్నికల వేళ మరోసారి తెర లేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని డబుల్ బెడ్‌రూం ఇల్లు అర్హులైన వారికి ఇవ్వాలని అన్నారు.

## మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి..

**- వామపక్ష పార్టీలు, మైనార్టీ సంఘాల పిలుపు**



**అమరచింత, జూలై25, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో కుకీలు నివసిస్తున్న ప్రాంతాన్ని అంబానీ, ఆదానీలకు అప్పజెప్పేందుకు దాని కుట్రలో భాగంగా గత మూడు, నాలుగు నెలలుగా మైనార్టీ క్రిస్టియన్లపై దాడులు చేస్తు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం హత్యలు చేసి 100 మందికి పైగా హత్యలు చేసిన అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం పథకం ప్రకారం మణిపూర్‌లో దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఈ మతోన్మాద దాడులకు పాల్పడుతున్న వారిని చట్ట ప్రకారం శిక్షించాలని ఈ సంఘటనలపై ప్రధానమంత్రి స్పందించకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రపతి స్పందించి చర్యలు తీసుకోవాలని బాధ్యులను శిక్షించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు అరుణ్ కుమార్, వనపర్తి డివిజన్ నాయకులు రాజు, అమరచింత మండల కార్యదర్శి రాజన్న, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు జీఎస్ గోపి, రాజు, ఎస్సీ శ్యాంసుందర్, బుచ్చన్న, ప్రజాపంథా నాయకులు సామేలు, కురుమన్న, ప్రేమరత్నం, అలీషేక్, సీపీఐ మండల కార్యదర్శి, జిల్లా నాయకులు అబ్రహం, శ్యాంసుందర్, భాస్కర్, కుతుబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ,వామపక్ష పార్టీ కార్యకర్తలు అమరచింత ఎంబీ కర్మెల్ చర్చి పాస్టర్ హ్యాపీ పాల్, సంఘం యువకులు, మైనార్టీ ముస్లీం యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ..

**శ్రీరంగాపురం, జూలై25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో మంగళవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సహకారంతో గ్రామంలోని మేస్త్రీలకు 15 రోజుల ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభించబడింది. వీరికి శిక్షణలో భాగంగా తాపీ మేస్త్రీ పనిలో మెళకువలు, గృహ నిర్మాణ రంగంలో నూతన పద్ధతుల గురించి తెలిపారు. శిక్షణలో భాగంగా వీరికి ఉచితంగా డ్రెస్, హెల్మెట్, బ్యాగ్, మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ శిక్షణలో శేరుపల్లి గ్రామంలోని 37 మంది మేస్త్రీలు పాల్గొన్నారు. శిక్షణ తరువాత వీరికి లేబర్ డిపార్ట్‌మెంట్ రోజుకు రూ.300, మేస్త్రీ అర్హత ధృవపత్రం ఇవ్వబడునని శిక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరుపల్లి గ్రామ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ సాగర్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి కురుమూర్తి, సంఘం సభ్యులు ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ లింగప్ప, శిక్షకులు శివశంకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు ప్రజా భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి...

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** ఈ నెల 30న కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే పాలమూరు ప్రజా బేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వార్ వన్ సైడ్ కాబోతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మరో 20 మంది అగ్ర నాయకులు రాబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 30న నిర్వహించనున్న పాలమూరు ప్రజాబేరి భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని, సుమారు 20 మందికి పైగా బడా నాయకులు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. అన్ని వర్గాలు అసంతృప్తితో రగిలిపోతున్నారని, తాజాగా ఖమ్మం సభ కనివని ఎరుగని రీతిలో విజయవంతమైందని, ఇప్పుడు అంత కు మించి కొల్లాపూర్ సభ విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నాగం శశిధర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న చిక్కుడు వంశీకృష్ణ

**బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని ఎస్పీ, డీఎస్పీలకు వినతి...** ఈ నెల 30న కొల్లాపూర్‌లో నిర్వహించే పాలమూరు ప్రజాబేరి బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎస్పీ కె.మనోహర్, డీఎస్పీలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ కొల్లాపూర్‌లో నిర్వహించే బహిరంగ సభకు ప్రియాంకగాంధీ హాజరవుతున్నారని, సభకు జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకొని సభకు అనుమతులిస్తూ సభలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటు చేసుకుండా పోలీస్ భద్రత చర్యలు చేపట్టాలని కోరారు.



ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న చిక్కుడు వంశీకృష్ణ

## ఆన్‌లైన్ నామినేషన్‌పై సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో నాగర్‌కర్నూల్ తాలూకాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, రెసిడెన్సియల్ మరియు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ అవార్డు నామినేషన్స్ ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ అనేది పాఠశాల స్థాయి నుంచి అలవాటు పడాలని, ఇన్నోవేషన్ జీవితంలో ఒక భాగం కావాలని, వారికి ఎదురయ్యే సమస్యల నుంచి ఇన్నోవేషన్ పడుతుందని, విద్యార్థుల్లో శాస్త్రీయతను వెలికి తీసి వారికి ఐడియా కాంపిటీషన్ పెట్టి వినూత్నమైనటువంటి ఐడియాలను ఇన్స్పైర్ మనకు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇన్స్పైర్ నామినేషన్ల చివరి తేదీ ఆగస్టు 31 అయినప్పటికి జూలై 31 లోపు విద్యార్థులు నామినేషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రాథమికోన్నత మరియు పాఠశాలల నుంచి ఐదు నామినేషన్లు తప్పక పూర్తి చేయాలన్నారు. ఎంపికైన విద్యార్థుల ఖాతాల్లో రూ.10వేల నగదు జమ అవుతాయన్నారు. ఇన్స్పైర్ నమోదు కార్యక్రమంలో మరిన్ని మెళుకవల కొరకు బుధవారం మధ్యాహ్నం ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సమావేశం ఉంటుందని, ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, సైన్స్ గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో కంప్యూటర్ విభాగం..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ సంస్థ నాగర్‌కర్నూల్ నందు కంప్యూటర్ విభాగానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాధావరం హన్మంతరావుతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా అందించారని సంస్థ చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన రెడ్డి పాఠకులతో మాట్లాడి పాఠకులకు కలుగుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు కావాల్సిన భవన సదుపాయం, కొత్తగా నిర్మిస్తున్న భవనం అన్ని హంగులతో పాఠకుల అవసరాలు తీరే విధంగా త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠకులకు అన్ని వసతులను కల్పిస్తూ పాఠకులకు కావాల్సిన అన్ని పోటీ పుస్తకాలు పెద్ద మొత్తంలో స్టేట్ డైరెక్టర్‌తో మాట్లాడి పుస్తకాలను తెప్పించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సంస్థ చైర్మన్‌తో పాటు పలువురు సన్మానించి గాంధీజీ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## శ్రీ వాసవి మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు..

**మక్తల్, జులై 25 ప్రభాతవార్త :** అధిక శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవిమాతా దేవాలయంలో మంగళవారం అమ్మవారికి అభిషేకము, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, ప్రతి ఇంటి నుంచి 108 మంది మహిళలు 108 రకాలు, పూలు, పండ్లు, రవికలు, చీరలు, బాదం, కాజు,చెర్రీ పండ్లు మొదలైన వాటితో అమ్మవారికి అర్చన చేశారు. అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ జిల్లా అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కోశాధికారి అగ్లర్‌రేఖ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కల్వల్ ప్రసన్న, మహిళా సంఘం అధ్యక్షురాలు బోరిశెట్టి పద్మ, కార్యదర్శి సరళ, కోశాధికారి వడ్వాట్ సుజాత, కొత్త విజయలక్ష్మి, దేవి, శారద, ఉషారాణి, ఆలయ కమిటి చైర్మన్ కొత్త శ్రీనివాస్‌గుప్త, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య కమిటి వైస్ చైర్మన్ కట్ట సురేష్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు బోరిశెట్టి భాస్కర్, కార్యదర్శి పొర్ల వెంకటేష్, కోశాధికారి మనసాని బాల ఆంజనేయులు, కొత్త జగదీష్, కట్ట శ్రీనివాస్, మనసాని వెంకటేష్, శ్రీనివాస్, జయరాములు, సత్యనారాయణ, ప్రదీప్, గురు, సుజిత్, రంజిత్, రాకేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

## పండ్ల తోటల పెంపకానికి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం..

**ఈనెల 31లోగా పండ్ల తోటలు పెంపకానికి దరఖస్తులు చేసుకోవాలి.. వారంలోగా హరితహారంలో మొక్కలు నాటాలి**

**ఇటిక్యాల, జులై 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐదు ఎకరాలలోపు గల ఎస్సీ, ఎస్టీ సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని ఆసక్తి గల రైతులు పండ్ల తోటల పెంపకానికి ఈ నెల 31వ తేదీలోగా సంబంధిత గ్రామ పంచాయతీలలో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిఇఓ రాఘవ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకానికి రైతులకు సబ్సిడిపై అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని కొండతోటల పెంపకంలో మామిడి, నిమ్మ, నారింజ, జీడిమామిడి, జామ, సీతాఫలం, సపోట, ఆయిల్‌పామ్, నేరేడు, ఆపిల్‌బేర్, బత్తాయి, అల్లనేరెడి, కొబ్బరి, డ్రాగన్‌ఫ్రూట్, దానిమ్మ, మునగ, కొబ్బరి వంటి పండ్ల తోటలు వేసుకోవచ్చని 3 సంవత్సరాల పాటు పండ్ల తోటలకు గుంతలు తీయడం, మొక్కలు నాటుకోవడం, మొక్కకు ఊతకర్ర పెట్టుకోవడం, ఎరువులు వేసుకోవడం వంటి వాటికి ఉపాధి హామీ పథకం కింద రైతులకు డబ్బులు సబ్సిడి అందుతుందని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాన్‌కార్డు, ఉపాధి హామీ,జాబ్‌కార్డు, ఫోటోలు పైవన్ని జిరాక్స్ పత్రాలను గ్రామాలలోని సంబంధిత గ్రామ వ్యవసా అధికారి, లేదా పంచాయతీ కార్యదర్శి లేదా ఉపాధి ఎపిఓలకు ఈనెల 31వ తేదీలోగా రైతులు పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ రాఘవ రైతులకు సూచించారు.



ఇటిక్యాల ఎంపిడిఓ రాఘవ

**వారంలోగా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి కావాలి..** వర్షాకాలం కావడంతో హరితహారం కార్యక్రమంలో భాగంగా వారంలోగా గ్రామాలకు కేటాయించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ప్రతి గ్రామ పంచాయతీకి 3500లకు పైగా మొక్కలు నాటే అవకాశం ఉందని ఎంపిడిఓ రాఘవ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. హరితహారంలో భాగంగా ఎంపిడిఓ రాఘవ మాట్లాడుతూ మండలానికి 91, వేయికి పైగా మొక్కలు నాటే టార్గెట్ ఉందని ఇప్పటివరకు 60 శాతం గుంతలు తవ్వే కార్యక్రమం పూర్తికాగా అందులో 50 శాతం మొక్కలు నాటడం జరిగిందని మిగతా టార్గెట్‌ను వారంలోగా పూర్తిచేసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిఓ అనిల్‌కుమార్, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, జులై 25 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్‌కు చెందిన లబ్దిదారులు సూర్యనారాయణరెడ్డి తండ్రి హనుమంతుకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద రూ. 13 వేలు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మహేష్, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాములు, వీరన్న, పూడూరు చిన్నయ్య పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**మూసాపేట, జులై 25 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఎల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విఆర్ఎల క్రమబద్ధీకరణ చేస్తూ పేసేనకల్ జిఓ ఇచ్చినందుకు మూసాపేట మండలానికి చెందిన విఆర్ఎలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మంజుల, డిప్యూటి తహసిల్దార్ వరప్రసాద్, విఆర్ఎలు గట్టు నరేష్, నారాయణ, కృష్ణ, చందు, శివశంకర్, బాలమణి, చంద్రయ్య పాల్గొన్నారు.



## నూతన ఎస్సైని సన్మానించిన గ్రామస్తులు

**మూసాపేట, జులై 25 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును సంకల్‌మద్ది గ్రామానికి చెందిన యువకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోట్లరవి, చంద్రయ్యగౌడ్, దాసరి వెంకటేష్, రమేష్‌రెడ్డి, మన్నెంకొండ, గట్టు రాఘవేందర్, నాగరాజు, రమేష్, ఖాదర్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన యంపీపీ

**దేవరకద్ర, జులై 25 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత యాదవ్ బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. పుట్టపల్లి గ్రామానికి చెందిన రాజు తండ్రి కొండన్నకు రూ. 32వేల విలువైన ఈ చెక్కును యంపీపీ అందజేశారు. దీంతో భాదిత కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేఆలకు కృతజ్ఞతలు తెలిపారు.



## లక్ష్మీపల్లిలో ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం

**దేవరకద్ర, జులై25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో మంగళవారం స్థానిక శ్రీ కనకదుర్గామత ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులతో పత్ర పూజ, విశేష అలంకరణ, మహామంగళహారతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యంకు ఘననివాళి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై25, ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం జయంతి సందర్భంగా జడ్చర్ల మండల కేంద్రంలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ చౌరాస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు సత్యమన్న అమర్ రహే, జోహార్ ఎర్రసత్యమన్న అంటూ నినాదాలు చేశారు. నిరంతరం ప్రజా సేవలో ఉండేవాడని, పేదల కష్టాలను చూసి చలించే మనసున్న మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశం, కరాటే శ్రీను, ఖాజాపాషా, పర్వవేది, పెద్దపల్లి శ్రీను, రాఘవేందర్, రఘు, మురళి, అనీల్, సునీల్, శ్రీకాంత్, వెంకటయ్య, ఉమియాజి, యాదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

## హరితహారం అద్భుతం..

**- జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమం ఎంతో అద్భుతమైనదని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల మండల కేంద్రంలోని కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఉన్న పత్తి మార్కెట్ ఆవరణలో మొక్కలు నాటారు. కమిటీ డైరెక్టర్లు సైతం పాల్గొని మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కనాటి సంరక్షించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ డానీష్, డైరెక్టర్లు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కడెయ్య, వెంకటయ్య, శాగ శ్రీనివాస్, మహ్మద్ సుబాన్‌అలీ, కొంగలి నాగరాజు, ప్రదీప్, వీరారెడ్డి, జవార్, గోపాల్, నవీన్ పాల్గొన్నారు.



# ప్రజలకు వీరారెడ్డి చేసిన సేవలు అభినందనీయం..

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ - ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి వేడుకలు**

**దేవరకద్ర, జులై 25 ప్రభాతవార్త:** దివంగత అమరచింత నియోజకవర్గ కాంగ్రేస్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీబి మాజీ చైర్మెన్ వీరారెడ్డి ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్య దర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. దేవరకద్రలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు కుర్వరాందాసు అధ్వర్యంలో అమరచింత మాజీ ఎమ్మెల్యే, డీసీసీబి మాజీ చైర్మెన్ వీరారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రేస్ కట్ట వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రసంగించారు. ఎలాంటి తారతమ్యం లేకుండా పనిచేసే పార్టీ కార్యకర్తలను గుర్తించే వారిలో వీరారెడ్డి మొట్టమొదటి వారన్నారు. వారు చేసిన సేవలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆయన హయాంలో రైతులకు పెద ఎత్తున రైతులు రుణాలు ఇవ్వడంలోగాని, మాఫీ చేయడంలోగాని మహబూబ్‌నగర్ సహకారబ్యాంకు నుండి ఎంతో సహాయం చేసిన వ్యక్తి వీరా రెడ్డి అని అన్నారు. అలాగే అయన హయాంలో అభివృద్ధికి సోపానాలు చేసిన వ్యక్తి అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేశార న్నారు. అహర్నిషలు అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అలాంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం భాదాకరమన్నారు. రెండు పర్యా యాలు ఎమ్మెల్యేగా, దాదాపు 17 సంవత్సరాలు డిసిసిబి చైర్మెన్‌గా వీరారెడ్డి కొనసాగారన్నారు. అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ బగవంతుడ్ని కోరుతున్నారన్నారు. అనంతరం వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళు లు అర్పించారు.



దేవరకద్రలో వీరారెడ్డికి నివాళులు అర్పిస్తున్న కార్యకర్తలు

**రోగులకు పండ్లు పంపిణీ..** దేవరకద్ర పిహెచ్‌సిలో మంగళవారం కాంగ్రేస్ పార్టీ హయాంలో దివంగత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి వేడుకల సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుర్వరాందాసు, టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు, నాయకులు వీరారెడ్డి, నసింహ్మారెడ్డి, శ్రీను, వీరారెడ్డి, రాము, మల్లేశ్, కిరణ్, వాహెద్‌అలి, రంజిత్, నరేశ్, కృష్ణయ్య, బుజ్జన్న, బీరన్న, బాలస్వామి, క్రాంతి, బన్ని, రాములతో పాటు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న ప్రదీప్‌కుమార్‌గౌడ్

# మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ మున్సిపాలిటి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో అంచనా వ్యయం రూ.1కోటి 20లక్షలతో 5 చోట్ల 1400 మీటర్లు పొడవున కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షభావ పరిస్థితుల్లో వారం నుంచి 10 రోజుల్లో పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పట్టణంలో పెద్ద ఎత్తున అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్డు వెడల్పు ఎక్కడైనా తగ్గితే ఆ ప్రదేశంలో ఉన్న ఇంటి వాళ్లతో మాట్లాడి ఒప్పించి వెడల్పు తగ్గకుండా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.


సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నూతన జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పరిశీలన:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్తగా రూ.2కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవన పనులను ఎమ్మెల్యే మర్రి పరిశీలించారు. సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరకు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్:** ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్‌ను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రూ.11కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులను పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరకు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రామానికి ఆర్టీసీ బస్సుసౌకర్యం


బస్సు డ్రైవర్, కండక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై25 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సర్పంచ్ అంజి నాయక్ ఆధ్వర్యంలో మహేశ్వరం డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. మంగళవారం ఐఎస్‌సదన్ నుంచి నారాయణపూర్ గ్రామానికి ఆర్టీసీ సీటీ బస్సును మహేశ్వరం డిపో ఆధ్వర్యంలో బస్సు గ్రామానికి రావడంతో సర్పంచ్ అంజినాయక్, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బస్ డ్రైవర్, కండక్టర్లను సన్మానించారు. గ్రామస్తులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 20వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె


సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్మికులు

**వెల్దండ, జూలై 25 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ జీవో 60 ప్రకారం ప్రభుత్వం జీతాలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు ప్రమాద భీమాతోపాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో విమల్ నాయక్, యాదయ్య, భోజయ్య, మహిపాల్, లక్ష్మినారాయణ, వెంకటయ్య, వెంకటేష్, రాజేష్, నీలమ్మ, అనూష, బుక్కయ్య, రామచంద్రం ఉన్నారు.

## పశువుల సంత వేలం


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పశువుల సంత వేలాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. పశువుల సంత వేలం పాట నిర్వహించగా రాంరెడ్డి, జితేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అత్యధికంగా రూ.73 లక్షల 55వేలకు వేలం పాట పాడి జితేందర్‌రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాట దక్కించుకున్న జితేందర్‌రెడ్డి ఆగస్టు 1 2023 నుంచి మార్చి 31 2024 వరకు వర్తిస్తుందని కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ తెలిపారు. పశువుల సంతలో నిబంధనల మేరకు డబ్బులు వసూలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మేనేజర్ రాజా కుమారి, నక్క ప్రదీప్, వినయ్, సిబ్బంది చంద్రయ్య, నజీర్ ఉన్నారు.

## గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన



**ఉప్పునుంతల, జూలై 25 ప్రభాతవార్త:** మండలంలోని దేవదారికుంట తండా గ్రామ పంచాయతీ రికార్డులను మంగళవారం ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీలో ఉన్నరికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా అని రికార్డుల నమోదు ప్రక్రియ ఆన్‌లైన్‌లో చేయాలని పంచాయతీ కార్యదర్శి రవూఫ్‌కు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం నర్సరీలో మొక్కలను పరిశీలించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటి నీరుపోశారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో పాటు ఈజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రవూఫ్, ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సుఖజీవన్, సర్పంచ్ పర్వతాలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి పెద్ద ఎత్తున చేరికలు

**అడ్డాకుల, జూలై25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతకింది నర్సింహులు ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, ఎంపీటీసీ శకుంతలమ్మ, గ్రామ అధ్యక్షులు శివకుమార్, రామకృష్ణ రెడ్డి, శివ రాములు గౌడ్, జగన్ మోహన్‌రెడ్డి, జగదీశ్వర్, శివ ప్రసాద్, భరత్, భగవంత్, కురుమూర్తి, మన్యంకొండ, ఉతన్న, చంద్రయ్య, నర్సింహులు, కృష్ణయ్యగౌడ్, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

## వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**ఉప్పునుంతల, జూలై 25 ప్రభాతవార్త:** సీజన్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారిణి డా. స్వప్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల మైల్‌స్టోన్ స్కూల్ విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో డా. స్వప్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వస్తున్న ముసురు వర్షాల కారణంగా వచ్చే వ్యాధుల నివారణ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు అందించారు. వర్షాకాల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రపరచుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో వైద్యాధికారిణి డా.స్వప్న, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పిలు నవ్య, వరలక్ష్మి, రజనీ, సాయిబాలరాజు, ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నికృష్ణన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మైల్‌స్టోన్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి డా. స్వప్న

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై25 ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని 24వ వార్డుకు చెందిన జైనొద్దీన్‌కు మంజూరైన రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇసాక్, మైనార్టీ నాయకులు నసీర్, బీఆర్ఎస్ నాయకులు శివ తదితరులు ఉన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి వేడుకలు

**అమరచింత, జూలై25, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ వీరారెడ్డి జయంతి వేడుకలను మంగళవారం అమరచింత, ఆత్మకూరు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరారెడ్డి అని తనయుడు ప్రశాంత్‌రెడ్డి ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాసేవ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల కిష్టన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అయూబ్‌ఖాన్, పారుపల్లి శ్రీను, కడియాల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

## బిజినపల్లి నుంచి వట్టెం ప్రధాన రహదారిపై వరినాట్లు వేసిన బీజేపీ నేతలు


వరి నాట్లు వేస్తున్న బీజేపీ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై25 ప్రభాతవార్త:** నాగరకర్నూల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని చిలుక పలుకులు పలుకుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి బిజినపల్లి నుంచి వట్టెం వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి కనిపించడం లేదా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీలిప్ ప్రశ్నించారు. మంగళవారం వట్టెం రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ఎన్నోసార్లు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీలిప్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంగుండా వెళ్తున్నాయని, ప్రధాన రహదారే ఇంత దుర్భరంగా ఉంటే పల్లె ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి సంపద మీద ఉన్న ఆలోచన సామాన్యుడు పడే కష్టాల మీద లేదని దుయ్యబట్టారు. వేల కోట్లు దండుకున్నఈ ప్రభుత్వంసామాన్యుడి కష్టాలను గాలికి వదిలేసిందన్నారు. బంగారు తెలంగాణ కాస్త బురద తెలంగాణగా మారిందని, ప్రభుత్వం తక్షణమేస్పందించి యుద్ధప్రతిపాదికన రోడ్డునిర్మాణ పనులను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, జూలై 25 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించాలని తపస్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ శైలేంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను, బదిలీల ప్రక్రియ తదితర అంశాలపై తపస్సు ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్నామని వాటిపై చేపట్టబోయే కార్యాచరణల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుటకు వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు అన్నారు. వినతి పత్రం అందజేసినవారిలో వారితో పాటు మండల అధ్యక్షులు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, మండల గౌరవఅధ్యక్షులు కమలేకర్, నాగేశ్వర్‌రావు, నాయకులు కట్టమల్లారెడ్డి, మహేష్, అనురాధ, అనసూయ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం



**నవాబ్‌పేట, జులై 25 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకుగాను చెన్నారెడ్డిపల్లి గ్రామంలో గొల్ల బాలయ్య ఇల్లు గోడలు కూలాయి. ఇంటోల ఎవరు కూడా నివాసం ఉండడం లేదు. బతు కుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆ ఇంటిని గత ఐదు సంవత్సరాల కిందట రేషన్ డీలర్‌కు కిరాయికి ఇవ్వడం జరిగింది. కానీ ఆ ఇల్లు గోడలు దెబ్బతిన్నందున రేషన్ డీలర్‌ను కూడా ఖాళీ చేయించడం జరిగింది. ప్రస్తుతం ఆ ఇంట్లో ఎవరు లేనందున దానిని నేడు పడగొడతామని ఇంటి యజమానికి తెలిపారు. అదే విదంగా కాకరజాల నీలమ్మ ఇల్లు కూడా పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసు కోమని తెలిపారు. ప్రస్తుతం తాను ఉండడానికి సర్పంచ్ ఇంట్లో ఉండమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ, వార్డు సభ్యులు, గ్రామ కమిటి అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడు శేషనాయక్ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం

**వెల్దండ, జూలై25 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుందారం తాండకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శేషనాయక్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.5లక్షల చెక్కును మృతుడు భార్య పద్మావతికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శేషనాయక్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ విద్యా సంస్థల్లో తమ ఉద్యోగిగా పని చేశారని, అతని పిల్లల భవిష్యత్తు, చదువుల నిమిత్తం ఆర్థిక సహయం అందించామని, భవిష్యత్తులో కూడా విద్యా సంస్థల్లో చదువును అందించడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో గోపినాయక్, బిచ్యానాయక్‌తో పాటు కళాశాల అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి పరామర్శ


మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్

**వీపనగండ్ల, జూలై25, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన వెంకటాంపల్లి బోయ నరసింహ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం చనిపోయారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. అదే విధంగా దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**అమరచింత, జూలై25, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీకృష్ణ నగర్‌లో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను మంగళవారం పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల పండుగ ఉత్సవాలను మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ప్రారంభించారు. పట్టణంలో భక్తులు పోచమ్మ దేవాలయానికి చేరుకుని పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తాటికొండ రమేష్, వెంకటేశ్వర్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

**ఖిల్లాఘణపురం, జూలై25, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు స్కేల్ పెంచుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు గాను మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ వెంకటయ్య మాట్లాడుతూ...ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు జీతాలు పెంచి ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని ఎన్నో ధర్నాలు ర్యాలీలు చేశామని ప్రభుత్వం మాపై కరుణించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగంజిల్లా అధ్యక్షుడు విక్రమ్, వీఆర్ఏలు వెంకటయ్య గౌడ్, రామ్ మోహన్, నాగేష్, అంజమ్మ, యాదయ్య, వెంకటయ్య గౌడ్, స్వప్న, పద్మ, లింగేశ్వరి, సుమతి తదితరులు పాల్గొన్నారు.



**వీపనగండ్ల, జూలై25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడుపరమేష్, కార్యదర్శి నాగలక్ష్మి, పావని, మండల వీఆర్ఏ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**అడ్డాకుల, జూలై25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన మాందిపేట హన్మంతు జల్లి సాయమ్మ అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్‌కు స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మున్నూరు రమేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుడికి మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తక్షణమే ఒక్కో కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అందించిన వారిలో మోర్చా జిల్లా కార్యదర్శి ఉప సర్పంచ్ కాటవరం శంకర్, వాల్మీకి సంఘం నాయకులు వార్డు సభ్యులు భర్త మోహన్, రాకేష్, కుమ్మరి శ్రీనివాస్, రాఘవేంద్ర, గొల్ల బుడ్డన్న, భీముడు, రఘు, మన్యంకొండ, మన్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీర్లను దర్శించుకున్న యుజవన నాయకులు

**వనపర్తి టౌన్, జూలై25, ప్రభాతవార్త:** పీర్ల పండుగను పురస్కరించుకుని పీర్ల గుట్ట మీద ఉన్న పీర్లను బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు వజ్రాల రమేష్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీర్లగుట్ట వనపర్తి ప్రజల సాంస్కృతిక చిహ్నం అని, ప్రతి పీర్ల పండుగ సందర్భంగా గుట్ట పరిసర ప్రాంతమంతా ఒక కోలాహాలం, ఒక మత సామరస్యపు ప్రతీక అని ఆయన తెలిపారు. పీర్ల గుట్ట మీద పీర్ల పండుగ సందర్భంగా మొక్కులు చెల్లించుకుంటారు. అనేక ఇండ్లలో గట్టు అనే పేరు కూడా తమ పిల్లలకు పెట్టుకోవడం ఒక ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం పీర్ల పండుగ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుంటారని తెలిపారు.

## ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించిన ఎంపీపీ మేఘారెడ్డి

**ఖిల్లాఘణపురం, జూలై25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన హరిజన్ కాశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మహమ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామ టీఎంఆర్ యువసేన అధ్యక్షులు శివవర్ధన్ రెడ్డి, సల్కెలాపూర్ గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సాయిచరణ్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో టీఎంఆర్ యువసేన నాయకులు శివవర్ధన్‌రెడ్డి, బోయ వీరయ్య, హరిజన్ బాలయ్య, హన్మంత్, బుచ్చన్న, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు



వంశీకృష్ణ, యోగేశ్వర్‌రెడ్డిలతో మాట్లాడుతున్న ఎస్ఐ

**కల్వకుర్తి, జూలై 25 ప్రభావార్త:** రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన కార్యక్రమానికి వెళ్తున్న డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పీసీసీ అధికార ప్రతినిధి యోగేశ్వర్‌రెడ్డిలను కల్వకుర్తి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో కేసీఆర్ అధికారంలోకి రావడానికి ఎన్నో అబద్దపు హామీలు గుప్పించారని, అందులో ముఖ్యమైనది డబుల్ బెడ్‌రూం ఇండ్లు అని, కాంగ్రెస్ కట్టిన ఇల్లు చిన్నగా ఉందని, అందుకే పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని కేసీఆర్ ఎన్నికల సమయంలో పేదలకు హామీ ఇచ్చారని, అదే విధంగా ప్రతి నియోజకవర్గంలో 5వేల వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిర్మించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కమిషన్లు వచ్చే నీటి ప్రాజెక్టుల్లో చూపిన శ్రద్ధ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చే డబుల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో ఎందుకు చూపించడం లేదని ఆయన ప్రశ్నించారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అక్రమాలను వెలికి తీస్తామన్నారు. అరెస్ట్ చేసిన వంశీకృష్ణ,యోగశ్వర్‌రెడ్డిలతో పాటు పట్టణ కాంగ్రెస్ నాయకులను పోలీసులు విడుదల చేశారు.

## ఘనంగా ఎర్రసత్యం జయంతి వేడుకలు

**భూత్పూర్,జూలై 25 ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎం. సత్యనారాయణ (ఎర్రసత్యం) 66వ జయంతి వేడుకలు మంగళవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన బిసి నాయకులు, ముదిరాజ్ నేతలు ఘనంగా నిర్వహించారు.ఎర్రసత్యం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రసత్యం అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటయ్య, గొడుగు వెంకట్‌రాజు, పి.నర్సింహులు,పులగర్ల మల్లేష్, గంగాపురం రవిందర్, మానెమోని వెంకటేష్, మేకల గౌరయ్య, చీపుర్ల శ్రీనివాసులు, రాజు, శ్రీను, చీపుర్ల తిరుపయ్య, చీపుర్ల సాయిలు తదితరులు పాల్గొని బిసినేత స్వర్గీయ ఎర్రసత్యంకు ఘనంగా నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ కురవృద్ధుడు మృతి

**మాగనూరు,జూలై 25 ప్రభాతవార్త :** మాగనూరు మండలం కొల్పూరు గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు (శంకర్‌లింగంగౌడ్) తాత బసన్నగౌడ్ తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాటికి శ్రీహరి వెళ్లి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, నాగేందర్, కొల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాము, మాగనూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముద్ర రాములు, సత్యవార్, జగన్ ఉన్నారు.

## కృష్ణ బ్రిడ్జిపై ఇరుక్కుపోయిన లారీలు

### -నిలిచిపోయిన వందలాది వాహనాలు

**కృష్ణ,జూలై 25 ప్రభాతవార్త:** రాష్ట్ర సరిహద్దులో ఉన్న కృష్ణ బ్రిడ్జిపై రెండు లారీలు ఒకదాని పక్కన ఒకటివచ్చి రోడ్డుపై తేలిన సీకుల్లో మంగళవారం తెల్లవారుజామున ఇరుక్కోవడం వల్ల దేవసూరు ఇటు చెక్‌పోస్టు ఫైరోడ్ వరకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో కృష్ణానదిపై ఉన్న వంతెన రోజు వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి.రెండు రాష్ట్రాలకు సంబంధించిన ప్రయాణీకులు, గూడ్స్ వాహనాలకు రాకపోకలకు ప్రధానంగా ఇదే రహదారి కావడంతో కృష్ణ బ్రిడ్జి వాహనాలతో బిజీగా ఉంటుంది. ట్యాంకర్ల ఇరుక్కుపోవడంతో రెండు గంటల పాటు క్రిష్ణాపోలీసులు గ్యాస్ కట్టర్‌తో కట్ చేయడంతో ఆగిపోయిన వాహనాలు ముందుకు కదిలాయి.

## 30న నియోజకవర్గ స్థాయి యువ సమ్మేళనం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 25, ప్రభాతవార్త :** ఈనెల 30న జడ్చర్లలో నిర్వహించే నియోజకవర్గస్థాయి యువత సదస్సును విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ పార్టీ శ్రేణులను కోరారు. ఈమేరకు రాజాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధిపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సదస్సులో అవగాహన పొందిన యువకులు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. సీఎం కేసీఆర్, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బంగారు వెంకటేష్, విజయ్, ఆలెశ్రీనివాస్, ఆలెతిరుపతయ్య, యుగంధర్‌గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

## పాములు సంచరిస్తాయి జాగ్రత్త

**వనపర్తి టౌన్,జూలై25,ప్రభాతవార్త:** వానాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తాయని ప్రజలు, కాలనీవాసులు జాగ్రత్తగా ఉండాలని స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్ సూచించారు.పట్టణ కేంద్రంలోని మర్రికుంటలో ఒక ఇంటి సమీపంలో నాగుపాము చొరబడిందని సమాచారం ఇవ్వడంతో కృష్ణ సాగర్ అక్కడికి చేరుకుని ఇంటి పరిసరాల్లో ఉన్న పెద్ద నాగుపామును పట్టుకుని బంధించారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ... వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పాములు,విషసర్పాలు సంచరిస్తాయని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కంపౌండ్ గేట్లకు ప్లాస్టిక్ షీట్‌తో రంధ్రాలు లేకుండా ఉంచాలని, కప్పలు, ఎలుకలు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనా పాము కరిస్తే నాటు వైద్యం తీసుకోకుండా ప్రభుత్వఆసుపత్రికి తీసుకువెళ్లాలనిసూచించారు. మంగళవారం ఒకేరోజు వనపర్తి సమీపంలోని పరిసర ప్రాంతాలలో ఏడు నాగుపాములను బంధించి ఫారెస్టులో వదిలేశామని ఆయన తెలిపారు. కృష్ణసాగర్ చేసిన సేవలను కాలనీవాసులు అభినందించారు.

## మణిపూర్ హింసకాండను అదుపు చేయాలి

**వనపర్తి టౌన్,జూలై25,ప్రభాతవార్త:** మణిపూర్ సంఘటనకు నిరసనగా సీపీఎం పార్టీ వనపర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌక్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ... దేశం సిగ్గుపడేలా మహిళలను వివస్త్రను చేసి ఊరేగించిన ఘటన జాతి మొత్తం దిగ్భ్రాంతి కలిగించిన విషయమని, ఘటనకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలో పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యత వహిస్తు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు కేవలం కంట తుడుపు చర్యగా ఉన్నాయని మణిపూర్ ప్రజలను ఉద్దేశించి శాంతి నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మదన్, గట్టయ్య, రమేష్, బాలస్వామి,నందిమల్ల రాములు, గంధం కురుమయ్య, గోపాలకృష్ణ, మద్దిలేటి, ఎత్తం మహేష్,ఎత్తం విష్ణు,రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ప్రోద్బలంతోనే మణిపూర్‌లో హింసాకాండ చెలరేగుతున్నాయి: సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ** మణిపూర్‌లో జరుగుతున్న హింసకాండను ఆపాలని డిమాండ్ చేస్తు సీఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వి కేర్ ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ... మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న వైరుధ్యం హింసకు దారితీసిందని బీజేపీ ప్రోద్బలంతోనే మోతీ తెగ, కుకీ తెగపై హింసకాండతో చెలరేగుతున్నాయని, ఆ రాష్ట్ర సీఎం మోతీ తెగకు చెందిన వారిని, మోతీ తెగకు ఎస్టీ హోదా కల్పించడంతో కొండల్లో కోనల్లో నివసిస్తున్న ఆదివాసులకు గిరిజనులకు భూమి, ఉద్యోగాలు, వసతులు, సంస్కృతులు సాంప్రదాయాలు మరుగున పడతాయని అభద్రతాభావంతో ఉన్నారని,అలాంటి వారిపై మోతీ తెగ బీజేపీ ముఖ్యమంత్రి అండ చూసుకుని రాష్ట్రంలో హింసకాండ చెలరేగుతుందని వారు మండిపడ్డారు. కేంద్రం జోక్యం చేసుకుని శాంతి నెలకొల్పే విధంగా మణిపూర్ ప్రజలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, వెంకటేష్, లక్ష్మయ్య, సాయిలు, రాముడు, నాగేషి, రామచందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవీకరించిన వాల్టా చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు పర్చాలి

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వాల్టా చట్టం 2023 సవరించి నిబంధనను నాగర్‌కర్నూల్ జిల్లాలో పకడ్బందిగా అమలు చేసే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులరె ఆదేశించారు. కేంద్ర భూగర్భజల మండలి మార్గ నిర్దేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర వాల్టా చట్టంలో మార్పులు చేర్పులు చేసి భూగర్భ జలాల వెలకితీతను క్రమబద్ధీకరించేందుకు నియంత్రించడానికి నూతన మార్గనిర్దేశాలు జారీ చేసింది. దీనిని జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం ఉదయం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు, వాణిజ్య పరంగా మంచినీరు సరఫరా చేసే వారు, వాటర్ ప్లాంట్, మైనింగ్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వంటివి బోర్లు వేసుకోవడానికి తప్పనిసరిగా గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పీజో మీటర్లు సైతం ఏర్పాటు చేయించుకోవాలని తెలిపారు. వీటిని నిబంధనల ప్రకారం రెన్యూవల్ చేయిస్తూ ఉండాలని సూచించారు. మున్సిపాలిటిల్లో అపార్ట్‌మెంట్‌లు, హౌసింగ్ సొసైటీలు, ప్రభుత్వ వాటర్ సప్లై యూనిట్లు ఏదైతే నెలకు 20వేల లీటర్ల కన్న ఎక్కువ నీటిని తోడేస్తారో అలాంటి వారు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

మురుగునీరు శుద్ధిప్లాంటు ఏర్పాటు చేసుకోవాలని, భూగర్భ జలాల సంగ్రణ నిర్మాణాలకు ట్యాంపర్ ప్రూఫ్ డిజిటల్ వాటర్ ఫ్లో మీటర్లు బిగించాల్సి ఉంటుందన్నారు. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాల్స ఉంటుందని, అదే విధంగా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా పెట్టుకోవడం, మురుగు శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిబంధనల మేరకు భూగర్భ జలాల సంగ్రహణ చార్జీలు సైతం కట్టాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యక్తిగత గృహ వినియోగదారుల తాగునీరు, గృహ అవసరాలు, గ్రామీణ తాగునీటి సరఫర పథకాలు, సాయుధ దళాల స్థాపన, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల స్థాపనలు, వ్యవసాయ కార్యకలాపాలకు చార్జీలు, ముందస్తు అనుమతులు నుంచి మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనలు పాటించిన వారిపై విజిలెన్స్ కమిటీ ద్వారా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. భవనాల పైకప్పుపై పడే వర్షపు నీటిని అక్కడే ఇంటి ఆవరణలో రీచార్జి చేసే విధంగా అనుమతుల నిబంధనల్లో పెట్టి అమలు చేయాలని సూచించారు. నవీకరించిన వాల్టా చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు పరిచేందుకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కమిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, సంబంధిత తహసీల్దార్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, స్టేషన్ హౌస్ అధికారులు, డీఆర్‌డీఓ జిల్లా భూగర్భ జలఅధికారి, విద్యుత్ శాఖ నుంచిఒక అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జి.యం.ఇండస్ట్రీస్ రవి కిరణ్, డీపీఓ కృష్ణ, జిల్లా భూగర్భజల అధికారి రమాదేవి, పీడీడీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సీపీఓ భూపాల్‌రెడ్డి, ఎడీ మైన్స్ అధికారి నాగేష్, ఈఈ ఇరిగేషన్ పార్థసారథి, విద్యుత్‌శాఖ డీఈ రవికుమార్, భూగర్భజలశాఖ నుంచి మాథ్యూస్, లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట శ్రీహ ఉన్రిరాజు, కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.

# ఎస్సెస్సీ, ఇంటర్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలను పెంచాలి

### -నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై25 ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టీఎస్ఎస్ పరిధిలో విద్యా సంవత్సరంలో 2023-24లో 10వ తరగతి, ఇంటర్‌లో చేరడానికి జూలై 10 నుంచి ఆగస్టు 10వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని డీఈఓ గోవిందరాజులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు కేజీబీవీల ప్రత్యేక అధికారులతో ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 529 మంది విద్యార్థులు, ఇంటర్‌లో731 మంది విద్యార్థులు ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశాలు పొంది ఉత్తీర్ణత సాధించారని, ఈ విద్యా సంవత్సరం ఓపెన్ స్కూల్ ప్రవేశాల ద్వారా ఎస్సెస్సీలో 1100 మంది, ఇంటర్మీడియట్‌లో 1500ల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా కోఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారులు బడి బయట పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఆన్‌లైన్‌లో అడ్మిషన్ అప్లికేషన్ నింపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధ్యాయన కేంద్రాల్లో రిజిస్టర్ల నిర్వహణవంటి అంశాలను వివరించారు.ఎన్‌రోల్‌మెంట్ షెడ్యూల్ ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళా అభ్యర్థులకు ఎస్సెస్సీలో రూ.150లు అడిష్మన్, రూ.1000లు ఫీజు చెల్లించాలన్నారు. జనరల్ విద్యార్థులకు రూ.150లు అడ్మిషన్ ఫీజు, రూ.1400 ఫీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళా విద్యార్థులకు రూ.300ల అడ్మిషన్ ఫీతో పాటు రూ.1200 ఫీ చెల్లించాలని, జనరల్ విద్యార్థులకు రూ.300 అడ్మిషన్ ఫీజుతోపాటు రూ.1500చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కుమార్, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

# ఎన్నికల శంఖారావం కొల్లాపూర్ నుండి ప్రారంభిస్తాం

**అయిజ,జూలై 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావాన్ని కొల్లాపూర్ నుండి ప్రారంభిస్తామని మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పేర్కొన్నారు. అయిజ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాగర్జన సభకు రెండు లక్షల మంది కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధి హాజరు కానున్నారని స్పష్టం చేశారు. అలాగే ఈ సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, సీనియర్ రాజకీయవేత్త మేగారెడ్డి మొదలు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ ప్రజాగర్జన సభను విజయవంతం చేసేందుకు అలంపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఈసభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాస్టర్ షేక్షావలి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గిత్తల దేవరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీలు హనుమన్న, సాంబశివుడు, జిల్లా ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, డిసిసి స్పోక్‌పర్సన్ మైనర్‌బాబు, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు పాండురంగ, మండలకాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న,పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షులుమాస్టర్ మధు,నాయకులు ముఖ్యరన్న, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బసవరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ మంజులాదేవి

**మిడ్జిల్,జూలై 25 ప్రభాతవార్త:** విజ్ఞానాన్ని అందించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు దారి చూపే పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు భాగస్వామ్యాలు ఉంటే విద్యార్థులు చక్కగా రాణించగలుగుతారని ఇంఛార్జి ఎంఈఓ మంజులాదేవి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని పిఎస్ మల్లాపూర్, యుపిఎస్ కొత్తూరు పాఠశాలలు తనిఖీ నిర్వహించారు. స్కూల్ పరిస్థితులను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారము భోజనం అందించాలని వారికి సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారివెంట హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణిపూర్ అల్లర్లకు కేంద్రమే కారణం

**ఉండవెల్లి,జూలై 25 ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను నడిరోడ్డు మీద ఉరి తీయాలని సిఐటియు, శివసేన పార్టీ, సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఉండవెల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సింగరాజు మద్దిలేటి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మైతీలు, కుక్కల జాతులకు ఇంత దారుణమైన, ఇలాంటి సంఘటనలు ఎన్నడూ చూడలేదని అన్నారు. తక్షణమే బాధ్యత వహించి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శివసేన అధ్యక్షుడు బి.శంకర్‌నాయుడు మాట్లాడుతూ రెండు జాతుల మధ్య మహిళలను నగ్నంగా, క్రూరంగా హింసించి అత్యాచారం, హత్య చేసి బహిరంగంగా చంపడం వరకు వచ్చిందంటే దేశం ఎటు పోతుందో ఈ పాలకుల విధానాల వల్ల అర్థమౌతుందన్నారు. దీన్నిబట్టి చూస్తే దేశంలో శాంతి లేదని విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. దళితులన్న, గిరిజనులను, ముస్లింలన్న, క్రైస్తవులన్న అణగారిన వర్గాలన్న ఎందుకు వివక్ష చూపుతున్నారని దీనికి ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యు.వెంకటేశ్వర్లు, హమాలి వెంకట్‌రాముడు, సర్వేశ్వర్‌రెడ్డి, షేక్షావలి, సుంకన్నగౌడ్, మురళి, నంసింహ, నాగరాజు, శ్రీనివాసులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసి టిఆర్ఎస్ నాయకులు

**అలంపూర్,జూలై 25 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం తుమ్మిల్ల గ్రామ సర్పంచ్ గజేంద్ర, వివిధ గ్రామాల యూత్ నాయకులు శాంతినగర్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే రాజోలి మండలంలో వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని గజేంద్ర సంపత్‌కుమార్‌కు వివరించారు.



## రాజోలిలో ఫీవర్ సర్వే

**అలంపూర్,జూలై 25 ప్రభాతవార్త:** రాజోలి మండల కేంద్రంలోని ఆర్డిటి కాలనీలో లార్వా, ఫీవర్ సర్వేలు చేపట్టామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.మధుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు విషజ్వరాలకు గురి కాకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేశారని ఆయన అన్నారు. ప్రజలకు పలు సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వాతావరణంలో మార్పులు రావడం వలన ఇంకా వానలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వంటసామాగ్రిపై ఈగలు,దోమలు వాలకుండా మూతలు కప్పి ఉంచాలని అన్నారు. వేడి వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తినాలని, గోరువెచ్చని నీటిని ఎక్కువగా త్రాగాలని సూచించారు. కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, ఎఎన్ఎంలు సుజాత, మద్దమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ యువత సదస్సు విజయవంతం చేయండి

**మిడ్జిల్,జూలై 25 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలో మాజీమంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈనెల 30వ తేదీన బిఆర్ఎస్ పార్టీ యువత సదస్సును జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మిడ్జిల్ మండల యువత అధ్యక్షులు పట్నం బంగారు మాట్లాడుతూ ఈ నెల 30న జడ్చర్ల మాచారం గ్రామ సమీపంలో నిర్వహించే యువత సదస్సు ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి పాల్గొంటున్నారని మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువత రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవీనాచారి, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మంద భీమరాజు, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్,పవర్ రాఘవేందర్, ఉపసర్పంచ్ తిరుపతినాయక్, శ్యాం, నరేష్,మల్లేష్, ప్రేమ్‌కుమార్, గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## ఒంటికాలిపై నిల్చోని నిరసన..

**వనపర్తి టౌన్,జూలై25,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది.వనపర్తి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కార్మికులు ఒంటి కాలిపై నిల్చోని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ...కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికు లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపు అరికట్టాలని, వారాంతపు పండుగ సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామచంద్రయ్య, నాయకులు హనుమంత్ నాయక్, కృష్ణయ్య, పెంటయ్య, నారమ్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా

**కల్వకుర్తి, జూలై25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి పట్టణ పరిధిలోని వార్డు నెం.21 ఇందిరనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కౌన్సిలర్ సైదులుగౌడ్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరటి శేఖర్, శేఖర్ గౌడ్, సురేష్, రామకృష్ణ, కిరణ్, జంబులు, హరీష్, సుగుణ, లక్ష్మమ్మ, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 25 ప్రభాతవార్త:** నిరుపేదలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని 9 మందికి రూ.5,37,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం కెసిఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన వెచ్చిచేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.త్వరలో ప్రారంభమయ్యే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా స్థానికంగానే అన్ని రకాల రోగాలకు వైద్యం అందిస్తామన్నారు.

**ప్లంబర్స్ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి డబుల్ బెడ్ రూం వద్ద రూ. 5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ప్లంబర్ అసోసియేషన్ వర్కర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, స్థానిక కౌన్సిలర్ రాణిరాజు, ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సత్యం, ప్రధాన కార్యదర్శి ముక్తార్‌ఖాన్, కోశాధికారి ఎంఎ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**ఇటిక్యాల,జూలై 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మవరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఎంపిడిఓ రాఘవ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను అన్ని సక్రమంగా నిర్వహించుకోవాలని గ్రామంలో వర్షాకాలం కావడంతో రోడ్లపై మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తాగునీటి పైప్‌లైన్‌లు లీకేజీ లేకుండాచూసుకోవాలని హరితహారంలో భాగంగా గ్రామానికి కేటాయించిన మొక్కల టార్గెట్‌ను నాటేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి అవినాష్‌ను ఎంపిడిఓ రాఘవ ఆదేశించారు. అనంతరం ధర్మవరం ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే: డిసిసి జిల్లా అధ్యక్షులు

**చిన్నచింతకుంట,జూలై 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగవారం మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలోని ఆయన స్వగృహంలో ఎదులాపూర్ గ్రామానికి చెందిన వివిద పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలే నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని జిఎంఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిన్నచింతకుంట,జూలై 25 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బండపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విడియో కాల్స్ వంటి ట్రాప్ బారిన పడి మోసపోవద్దని విద్యార్థులకు సూచించారు.

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆర్.శేఖర్ వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం నెల్లికొండి గ్రామం వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## 30న పాలమూరు రథయాత్రకు ఘన స్వాగతం పలకాలి

### సిపిఎస్ఈయూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సనాతన బాలస్వామి

**భూత్పూర్,జూలై 25 ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానమే ధ్యేయంగా ఈనెల 16న గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ నుంచి ఆరంభమైన పాత పెన్షన్ సాధన రథయాత్ర ఈనెల 30న పాలమూరుకు చేరుకుంటుందని, పాలమూరుకు చేరుకునే రథయాత్రకు జిల్లా నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని సిపిఎస్ ఈయూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సనాతన బాలస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం అడ్డాకుల ఎంపిడిఓ కార్యాలయంలో రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించేందుకు వచ్చిన బాలస్వామి సాయంత్రం భూత్పూర్ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన రథయాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ ఈనెల 31న యాదాద్రిలో ముగుస్తుందని, పాత పెన్షన్ విధానం వచ్చే వరకు తమ పోరాటం ఆగదని బాలస్వామి పేర్కొన్నారు. రథయాత్రకు ఆయా జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల నుంచి మంచి స్పందన వస్తోందని, పాత పెన్షన్‌ను సాధించి తీరుతామని బాలస్వామి ధీమా వ్యక్తం చేశారు.

## బాధితునికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**భూత్పూర్,జూలై 25 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీలో ఆర్పీగా పని చేస్తున్న సువర్ణ భర్త స్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిమ్స్‌కు చేరుకుని బాధితున్ని పరామర్శించి మెరుగైన సేవలందించాల్సిందిగా వైద్యుల్ని కోరారు. బాధితునికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు.

## విద్యుత్ సబ్ డివిజన్ ఏర్పాటుకు సిఎండికి ఎమ్మెల్యే ఆల వినతి



**భూత్పూర్,జూలై 25 ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో విద్యుత్ సబ్ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలకు జడ్చర్ల సబ్ డివిజన్‌గా ఉందని, పరిపాలనా సౌలభ్యం కోసం ఈ మూడు మండలాలకు భూత్పూర్ సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిఎండికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొ న్నారు. సానుకూలంగా స్పందించిన సిఎండి రఘురామ్‌రెడ్డి, భూత్పూర్ పట్టణ కేంద్రంలో విద్యుత్ సబ్ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లే తెలిపారు.